
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
శనివారం 29 జూన్ 2024



నిత్యావసర సరుకులపై నిఘా

కస్తూర్బా, మోడల్ పాఠశాలల్లో ఆన్‌లైన్‌లో సరుకుల నమోదు

అందుబాటులోకి హాస్టల్ మేనేజ్‌మెంట్ యాప్

రోజూ సమగ్ర వివరాలు నమోదు ద్వారా అక్రమాలకు చెక్

జగిత్యాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కస్తూర్బా, మోడల్, గురుకులాల్లో నిత్యావసర వస్తువుల పక్కదారికి చెక్ పడనుంది. పలు పాఠశాలలు, గురుకులాల్లో నిత్యావసర వస్తువుల అక్రమాలు జరుగుతున్నాయని పలు సందర్భాల్లో కలెక్టర్‌కు, ఇతర అధికారులకు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. వాటికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకొని రానుంది. వసతి గృహాల నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నిత్యావసర వస్తువుల విని యోగం విషయంలో మరింత పారదర్శకంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించింది. వీటి సరాఫరా వివరాలు ఇప్పటి వరకు కాగితాలపై నమోదు చేస్తుండడంతో కొన్ని సందర్భాల్లో నిత్యావసర వస్తువుల విషయంలో తేడాలు కొన్ని ప్రాంతాల్లో చోటుచేసుకుంటున్నా యి. ఇలాంటి వాటిని అదిగమించేందుకు వాటి వివరాలు కింద స్థాయి నుంచి పై స్థాయి అధికా రుల వరకు తెలిసేలా ప్రభుత్వం కొత్త యాప్‌ను తీసుకొస్తుంది.

పక్కా పర్యవేక్షణ...

జిల్లాలోని పలు ప్రాంతాల్లో కేజీబీవీలు 14 వరకు ఉన్నాయి. మిగితా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు సుమారు 42 వరకు ఉన్నాయి. ఒక్కో గురుకులంలో సుమారు 200 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. జిల్లా వ్యాప్తంగా కేజీబీవీలు, ఇతర గురుకుల పాఠశాలల్లో సుమారు 20,376 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటన్నంటికి ప్రత్యేక అధికారులున్నారు. వీటికి నిత్యావసర సరుకులు, కూరగాయలు, తదితర సామగ్రిని జిల్లా స్థాయిలో టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లను ఎంపిక చేసి అందిస్తున్నారు. ప్రతీ రోజు వచ్చిన సరుకుల ప్రారంభ నిల్వ, వినియోగించాక ముగింపు నిల్వలను రికార్డుల్లో రాస్తున్నారు. విద్యాలయాల్లో అకౌంటెంట్లు ఈ విధులను నిర్వహిస్తున్నారు. మండల, జిల్లా స్థాయి అధికారుల సందర్శనలో సదరు రికార్డుల పరిశీలన చేస్తుంటారు.

జిల్లా వ్యాప్తంగా కొన్ని విద్యాలయాల్లో సరుకుల కొరత నిల్వల్లో తేడాలు, చికెన్, పాలు, గుడ్లు సరఫరా నిబంధనల మేరకు చేయకుండా టెండరుదారుతో కుమ్మక్కై పక్కదారి పట్టించటం లాంటి ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని సరుకుల వివరాలు నమోదు చేయని సందర్భాలు సైతం ఉంటున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టి వాటి ఉపయోగాన్ని, నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు తీసుకొచ్చిన యాప్ ద్వారా రోజూ సమగ్ర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది.

హాస్టల్ మేనేజ్‌మెంట్ యాప్ పేరిట...

రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ మేనేజ్‌మెంట్ యాప్ పేరిట దాని రూపకల్పన జరిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఈ యాప్‌ను వాడుకంలోకి తీసుకవచ్చారు. జిల్లాలోని కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లకు, ప్రత్యేక అధికారులకు ఆయా విద్యా సంస్థల్లోని ప్రత్యేక విభాగాల బాధ్యతలకు యాప్ నిర్వహణ విషయంపై శిక్షణ అందించారు.

నమోదు చేయాల్సినవి...

మొదట కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, గురుకులాల మౌలిక వసతులను యాప్‌లో నమోదు చేయాలి. ఇందకు ప్రత్యేక అధికారులకు శిక్షణ ఇచ్చారు. నిత్యం విద్యార్థుల సంఖ్య, క్రితం రోజు ముగింపు నిల్వ, ఆ రోజు ప్రారంభ నిల్వగా పేర్కొంటూ ఏ రోజుకు ఆ రోజు కాంట్రాక్టర్ అందించిన సరుకుల వివరాలు ఎంతమేర వంటలకు వినియోగించింది, రాత్రి భోజనం తర్వాత ఎంత సరుకు నిల్వ ఉందో ముగింపు నిల్వలను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో తేడాలుంటే అధికారుల సంద ర్శనలో చర్యలు ఉంటాయని సూచిస్తున్నారు. కాంట్రాక్టరు సకాలంలో సరుకులు తెస్తున్నారా...లేదా..అనేది ఉన్నతాధికారులు నిత్యం గమనించే అవకాశాలున్నాయి. రోజువారి నిర్వహణలో నగదు చెల్లించాల్సి వస్తే ఆ వివరాలు కూడా నమోదు చేసేలా వీలు కల్పించారు. ప్రస్తుతం కస్తూర్బా పాఠశాలలో మాత్రమే ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. త్వరలో మోడల్ స్కూల్స్, గురుకులాల్లో అమలు చేయనున్నారు.

పారదర్శకంగా ఉండేలా..

జగన్ మోహన్ రెడ్డి, జిల్లా విద్యాధికారి



కస్తూర్బా, మోడల్ స్కూల్స్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాల్లో నిత్యావసర వస్తువుల వినియోగం మరింత పారదర్శకంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాము. కొత్తగా యాప్‌లో నమోదు చేసే ప్రక్రియను అమలులోకి తీసుకరావడం జరుగుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు చేస్తున్నాము.

నరసింహుడి సన్నిధిలో కలెక్టర్ పూజలు



కలెక్టర్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో

ధర్మపురి, జూన్ 28: దర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఆలయం వద్ద వేదపండితులు, సిబ్బంది ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, పాలెపు ప్రవీణ్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆయనకు స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు. అనుబంధ ఆలయాలను, అద్దాల మండపాన్ని కూడ సందర్శించారు. అంతకు ముందు యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అనంతరం ఆయన దేవస్థానం ఆవరణలో గల అన్నదానశాలను పరిశీలించారు. అనంతరం గోదావరి నది పరిసరాలను పశీలించారు. ఆయన వెంట జగిత్యాల ఆర్‌డీవో మదుసూధన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

జగిత్యాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రూ. 2,400 కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ శివారుల్లోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ ఐటిఐ కళాశాల, టాటా టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ ద్వారా అప్‌గ్రేడ్ చేయబడిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణాలకు అనువైన స్థలాలను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎస్‌పీ క్యాంపులో గల ప్రభుత్వ ఐటిఐ కళాశాలను సందర్శించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. ఐటిఐ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐ కళాశాలలను అప్‌గ్రేడ్ చేస్తూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లుగా రూపుదిద్దడం జరుగుతుందన్నారు. ఇందులో టాటా టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ 90 శాతం నిధులను సమకూరుతుండగా, తెలంగాణ ప్రభుత్వం 10 శాతం నిధులను కేటాయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల నేతృత్వంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఐటిఐ కళాశాలల్లో మూడు కోర్సులను నిర్వహిస్తున్నామని, దీనికి తోడు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలలో కొత్తగా ఆరు కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. అదేవిదంగా సుమారు 11 వేల మంది ఉపాధ్యాయుల నియామకం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగ భూషణం, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జున్ను రాజేందర్, నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో పోటాపోటీగా ఫ్లెక్సీల ప్రదర్శన

ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిమానులు ఏర్పాటు

జగిత్యాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పోటా పోటీగా ఫ్లెక్సీల ప్రదర్శన జరపడం చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం పలు ప్రధాన చౌరస్తాల వద్ద ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అభిమానులు, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభిమానులు ఫ్లెక్సీలను ప్రదర్శించారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ సంజయ్ కుమార్ అంటూ ఆయన అభిమానులు ఫ్లెక్సీలను ప్రదర్శించగా, దీనికి ధీటుగా జగిత్యాల అంటే జీవన్ రెడ్డి...అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిమానులు ఫ్లెక్సీల ప్రదర్శన జరిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను సీఎం రేవంత్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి జీవన్‌రెడ్డి ప్రయత్నించడంతో అధిష్టానం ఢిల్లీకి పిలిపించి బుజ్జగించిన విషయం విధితమే. వివాదం సద్దుమనిగిందని కాంగ్రెస్ అభిమానులు భావిస్తున్న తరుణంలో పోటా పోటీగా ఫ్లెక్సీల ప్రదర్శన జరపడం పట్ల చర్చలు చోటుచేసుకుంటున్నాయి.

జిల్లాలో మోస్తరు వర్షం

జగిత్యాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఓ మోస్తారుగా వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా నగటున 11.6 మిల్లీ మీటర్ల వర్షం పడింది. జగిత్యాలలో అత్యధికంగా 13.9 ఎంఎం, అత్యల్పంగా మల్లాపూర్‌లో 7.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు రికార్డు నమోదైంది. జిల్లాలోని దర్మపురిలో 13.4 ఎంఎం, మేడిపల్లి, బీమారం, జగిత్యాల రూరల్‌లో 13.1 ఎంఎం, బీర్‌పూర్‌లో 12.6 ఎంఎం, కోరుట్లలో 12.5 ఎంఎం, ఇబ్రహీంపట్నంలో 12.3 ఎంఎం, కొడిమ్యాలలో 11.8 ఎంఎం, మెట్‌పల్లి, బుగ్గారం, ఎండపల్లిలలో 11.5 ఎంఎం, సారంగపూర్, వెల్గటూరులో 11.4 ఎంఎం, మల్యాలలో 11.1 ఎంఎం, గొల్లపల్లి, రాయికల్‌లో 10.6 ఎంఎం, కథలాపూర్‌లో 10.1 ఎంఎం, పెగడపల్లిలో 9.1 ఎంఎం మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. వర్షం వల్ల ఎలాంటి నష్టం జరగలేదు.

అధికారులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య

జగిత్యాలరూరల్, జూన్ 28 : అధికారులపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని జిల్లా రవాణాశాఖ అధికారి వంశీధర్ అన్నారు. హైద్రాబాద్‌లో ఆర్టీఏ జాయింట్ కమిసనర్ పై జరిగిన దాడికి నిరసనగా జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి రవాణాశాఖ కార్యాలయంలో అధికారులు శుక్రవారం పెన్‌డౌన్ నిర్వహించారు. ఈసందర్బంగా డీటీవో వంశీధర్ మాట్లాడుతూ విధుల్లో ఉన్న కమిసనర్‌పై కొందరు దాడి చేయడం సరికాదన్నారు. ఎంవీఐలు వెంకన్న, రామారావు, ప్రమీల, సంపూర్ణ, ఆశ్రాఫ్, మొగిలయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద గంగపుత్రుల ఆందోళన

జగిత్యాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వద్ద శుక్రవారం వాణినగర్, పురాణిపేట, బీట్‌బజార్ కాలనీలకు చెందిన పలువురు గంగపుత్రులు ఆందోళన జరిపారు. పట్టణ శివారులోని కండ్లపల్లి చెరువు వద్ద నిబంధనలకు విరుద్దంగా నిర్మాణం చేస్తున్న సెల్ టవర్ పనులను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సంబందిత అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

జగిత్యాలరూరల్, జూన్ 28 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని జగిత్యాల అడిషనల్ కలెక్టర్, జడ్పీ సీఈవో రఘువరణ్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామాన్ని సందర్శించి ప్లాంటేషన్, పారిశుద్య కార్యక్రమాలు, పల్లె ప్రకృతివనాల పనితీరును అడిగి తె లుసుకున్నారు. ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లల పర్యవేక్షణ చేపట్టాలి

కలెక్టర్ బి. సత్యప్రసాద్



అధికారులు, అంగన్‌వాడీ టీచర్ల శిక్షణా తరగతులు గురించి తెలుసుకుంటున్న కలెక్టర్

ధర్మపురి, జూన్ 28: అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లల విద్య పెరుగుదల, పర్యవేక్షణ చేపట్టి ఖచ్చితమైన నివేదిక సమర్పించాలని కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లకు జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరించి తయారు చేసిన మూల్యాంకన పుస్తకాలపై సంపూర్ణ అవగాహన శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణ, టీచర్లు, కర్తవ్యాలు, బడి బాట, పూర్వ ప్రాథమిక విద్య, కొత్త విధానంపై శిక్షణ ఇస్తామన్నారు. అలాగే అంగన్‌వాడి కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో జగిత్యాల డీడబ్ల్యువో వాణిశ్రీని అడిగి ఆయన తెలుసుకున్నారు. కేంద్రాల్లో పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ నివేదికల గురించి ఆయన అడిగారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణను సక్రమంగా చేపట్టి ఖచ్చితమైన పిల్లల ఎత్తులు, బరువులు, నమోదు చేయాలన్నారు. సర్వేలో తేడాలు ఉండొద్దని ఆదేశించారు. గ్రామ పంచాయితీ సిబ్బంది అంగన్‌వాడి కేంద్రాలను పర్యవేక్షణ చేపట్టి ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం ఆయన మండలంలోని రాజారం గ్రామంలో ఇసుక రీచ్‌ను పరిశీలించారు. జగిత్యాల ఆర్‌డీవో మదుసూధన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి వాణిశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజం, పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ మదుకుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో నరేష్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ కుసుమ, అండాలు, శైలజ, లత, నీలిమ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ధర్మపురి సీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపీ సేవలు, ఆన్‌లైన్ రిజిష్టర్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలన్నారు. రోజుకు ఎన్ని డెలివరీలు అయ్యాయని, నార్మల్ డెలివరీలు పెంచేందుకు గర్భిణులను ప్రోత్సహించాలని ఆయన డాక్టర్లకు సూచించారు. ఆసువత్రిలో పేషంట్లకు నాణ్యమైన ఆహారాన్ని, తాగు నీరు అందిస్తున్నారా లేదా లేనియెడల వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో శుద్దమైన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ల్యాబ్ విభాగాన్ని తనిఖీ చేసి టీ హబ్‌కి పంపే డయాగ్నోసిస్ పరీక్షల రికార్డులను పరిశీలించారు. ఐసీయుకి సంబంధించిన పరికరాలను, సిబ్బంది గురించి, రెండవ అంతస్తుపై అదనపు వార్డుల నిర్మాణం పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సుదక్షిణాదేవి పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీ జయంతి వేడుకలు



పీవీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల, జూన్ 28 : దేశ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని జువ్వాడి భవనంలో పీవీ నర్సింహారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని పదవిలో పీవీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్రోగ్రబీ, రంజిత్ గుప్తా, రాజం, సత్యనారాయణ, నాగభూషణం, నర్సయ్య, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, వెంకటి పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం పూర్వ ప్రధాని పీవీ నర్సింహరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. పీవీ చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ప్రిన్సిపాల్ బి. లావణ్య మా ట్లాడుతూ విద్యార్థులు బహుబాషా కోవిదుడైన పీవీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, అంజలి, అలేఖ్య, జగదీశ్వర్, శ్రీధర్, సత్యానందం, విద్యా ర్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి : భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి వేడుకలను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నర సింహారావు చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపెల్లి రాం ప్రసాద్, పూదరి నర్సింగరావు, తిరుపతిరెడ్డి, షేక్ మహ్మద్, ఇల్లెందుల రమేష్, సు రేష్‌గౌడ్, బుర్ర మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సహకార రంగానికి వన్నె తెచ్చాం..

- సంపూర్ణ సహకారమందిస్తా.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ముందుకెళ్లండి
- మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా నాకు, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు.. మార్క్‌ఫెడ్‌కు అడగ్గానే వెయ్యి కోట్లను ప్రభుత్వం అప్పుగా తీసుకొని ఇచ్చింది. ఇఫ్కోకు ఫర్టిలైజర్స్ కోసం ఒకేసారి 250 కోట్ల రూపాయల చెక్కు ఇచ్చి ఎరువులు తీసుకువచ్చాం. వరి, మొక్కజొన్న కొనుగోళ్లకు, సహకార సంఘాల చైర్మన్లకు ప్రొటోకాల్ కల్పించే విధంగా జీవో తీసుకువచ్చి సహకార రంగానికే వన్నె తెచ్చాం' అని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అధ్యక్షతన కరీంనగర్‌లో జరిగిన మహాజన సభ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కేడీసీసీబీ, డీసీఎంఎస్, చేనేత సహకార సంఘాల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తనకు రాజకీయ జన్మనిచ్చింది సహకార రంగమేనని, ఏ పదవిలో ఉన్నా సింగిల్ విండో చైర్మన్‌గా మీతోనే ఉంటానన్నారు. అన్ని పార్టీలు సామరస్యంతో కలిసి పనిచేసి సహకార రంగానికి ఊపిరి పోద్దామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో సమన్వయంగా కార్యక్రమాల



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ను రూపొందించుకొని సహకార సంఘాలను మరింత ముం దుకు తీసుకెళ్లాలని చైర్మన్లు, పాలకవర్గాలకు సూచించారు. సిరిసిల్ల, ఇతర ప్రాంతాల చేనేత కార్మికులకు అండగా ఉంటామని మంత్రి ప్రభాకర్ ప్రకటించారు.

● కాంగ్రెస్‌లోకి రా.. భవిష్యత్ బాగుంటుంది..

డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డికి సూచన

సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డిని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా పనిచేసిన జగపతిరావు, పాపారావుతోపాటు తాను కూడా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యానని, అదే డీసీఎంఎస్ చైర్మన్ పదవిలో ఉన్న నీవు ధర్మపురి ఎస్సీ రిజర్వు నియోజకవర్గం కావడంతో ఎమ్మెల్యే కావాలనే కోరిక తీరడం లేదన్నారు. నిత్యం లక్ష్మీనర్సింహస్వామిని మొక్కుకో... మా పార్టీలోకి రా.. నీకు భవిష్యత్ ఉంటుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూనే సభ అధ్యక్షుడు కేడీసీసీబీ చైర్మన్, మాజీ టెస్కాబ్, నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అంటూ.. నిన్ను టెస్కాబ్ నుంచి దించేశాం కదా.. మాజీవే కదా అంటూ చలోక్తి విసిరారు.

● సహకార సంఘాల బలోపేతానికి కృషి :

కేడీసీసీబీ చైర్మన్ కొండూరు

2005 నుంచి కేడీసీసీబీ చైర్మన్‌గా తాను, డీసీఎంఎస్ చైర్మన్‌గా పొన్నం ప్రభాకర్ ఆనాటి నుంచి ఇప్పటి వరకు సహకార సంఘాల బలోపేతానికి కృషిచేశామని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఏ పదవిలో ఉన్నా సహకార సంఘాలపై ఆప్యాయత చూపిస్తూ, కరీంనగర్‌లో సహకార రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించారని అన్నారు. క్రిబ్‌కో డైరెక్టర్‌గా 19 ఏళ్ల నుంచి పొన్నం ప్రభాకర్ సహకార రంగానికి సహకరిస్తున్నారని చెప్పారు. క్రిబ్ కో సంస్థలో కేడీసీసీబీ నుంచి ఐదు కోట్లు పెట్టాలని పొన్నం ప్రభాకర్ సూచించడంతో అన్ని సంఘాల నుంచి ఆ మొత్తాన్ని సేకరించి ఐదు కోట్లు డిపాజిట్ చేశామని, దీంతో ప్రతి ఏడాది కోటి రూపాయల చొప్పున బ్యాంకుకు డబ్బు వస్తుందని అన్నారు. పెట్రోల్ బంక్, ఇతరత్రా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు.





అడుగుకో గుంత

- అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

వీణవంక, జూన్ 28: మండలంలోని చల్లూరు నుంచి మాల్లారెడ్డిపల్లికి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలుపడ్డాయి. ఓ వైపులు గుంతలు, మరోవైపు కంకర తేల డంతో ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ప్రజలు


గుంతల్లో నిలిచిన వర్షం నీరు


గుంతలు పడిన రోడ్డు

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ గ్రామానికి తారురోడ్డు నిర్మిస్తామని పాలకులు చెబుతున్నా అధికారులు మరమ్మతు లు చేపట్టడంలో అలసత్వం ప్రదర్శించడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. ఇటీవల మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంతల్లో నీరు చేరడంతో అవి ఎంత లోతు ఉన్నాయో తెలువక వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. రాత్రి సమయంలో అత్యవసరమైన పనుల పై వెళ్లే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో ఈ ప్రాంతంలో గ్రానైట్, ఇసుక క్వారీలకు అనుమతులు ఇవ్వ డంతో లారీలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించాయి. లారీల్లో పరిమితికి మించి సామగ్రి తరలించడం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అదికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బీడీ కార్మికులకు పెరిగిన కూలీని అందించాలి



మాట్లాడుతున్న మూషం రమేష్

సిరిసిల్ల రూరల్, జూన్ 28: బీడీ కార్మికులకు పెరిగిన రూ 249.99 పైసలను మే 1వ తేదీ నుంచి అందించడంతో పాటు తక్కువ కూలీ చెల్లిస్తున్న బీడీ కంపెనీల యజమానులపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీఐటీయా బీడీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మూషం రమేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం బీడి వర్కర్స్ యూనియన్ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ జూలై 5 నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బీడి వర్కర్స్ బస్తీ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్మిక సంఘాల ఐక్య పోరాటాల ఫలితంగా బీడి కార్మికులు ప్యాకర్లు, నెలవారీ ఉద్యోగులకు వేతనాలు పెరిగాయాన్నారు. కొన్ని కార్మిక సంఘాలు తమ వ్యక్తిగత ప్రయోజనం కోసం మేమే వేతనాలు పెంచామని కార్మికులను మభ్య పెడుతున్నారన్నారు. అలాంటి వారి మాటలను కార్మికులు నమ్మవద్దని గుర్తింపు పొందిన సంఘాల ఐక్య పోరాటం ఫలితంగానే వేతనాలను యజమానులు పెంచార న్నారు. పెంచిన వేతనాలను మే 1 నుంచి అమలవుతున్నాయని జూన్ నెల వచ్చే వేతనం కార్మికులందరికీ పెంచిన వేతనాన్ని ఇవ్వాలన్నారు. వెయ్యి బీడీలకు రూ 249.99 పైసలను బీడి కార్మి కులకు ప్యాకర్లకు నెలకు రూ. 3,650, నెలవారీ ఉద్యోగులకు రూ. 1,700 చొప్పున పెరిగిన జీతంను యజమాన్యాలు అందించాలని కోరారు. సమావేశంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోవిందు లక్ష్మణ్, జిల్లా నాయకులు సూరం పద్మ, బెజుగం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్లు జైలు

శంకరపట్నం, జూన్ 28: పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 10వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి డి వెంకటేష్ శుక్రవారం తీర్పు ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో ఒంగోలు జిల్లాలోని సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామానికి చెందిన దాసరి అంజి మేస్త్రీ పని చేస్తూ ఒంటరిగా ఒక ఇంట్లో కిరాయికి ఉండేవాడు. అంజి దగ్గరికి ఓ బాలిక కూలీ పనికి వెళ్లేది. ఈ పరిచయడంతో ఆమెను పెళ్లి చేసుకుంటానని తన వెంట సొంత గ్రామమైన చిలకపాడుకు తీసుకెళ్లాడు. కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి బాలికను ఇంటికి తీసుకు వచ్చారు. అనంతరం నవంబరు 28, 2016న కుటుంబ సభ్యులు పనికి వెళ్లాగా బాలికకు అనారోగ్యంగా ఉండడంతో ఆమెను ఇంటి వద్దే ఉంచారు. కూలీ పనికి వెళ్లిన తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూడగా కూతురు ఇంట్లో కనిపించ లేదు. కుటుంబ సభ్యులు గ్రామంలో బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆమాకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో అంజి సొంతూరు చిలకపా డుకు వెళ్లి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు అంజిని కోర్టులో హాజరు పరిచారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన ప్రత్యేక పాస్ట్ ట్రాక్ కోర్టు పోక్సో న్యాయమూర్తి డి వెంకటేష్ నిందితుడిపై నేరం రుజువు కావడంతో 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 10వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్టు

- నాలుగు కిలోల గంజాయి స్వాధీనం
- 30 గ్రాముల చాక్‌లెట్స్ సీజ్


మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, జూన్ 28: జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ కేంద్రాలుగా గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అరెస్ట్‌చేసి వారి వద్ద నాలుగు కిలోల 700గ్రాముల గంజాయిని, మరో 30 గ్రాముల గంజాయి చాక్‌లెట్స్‌ను, నాలుగు మొబైల్స్, రెండు బ్యాగులు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు, మరో ఇద్దరు గంజాయి విక్రేతలు పరారీలో ఉన్నారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో నలుగురు గంజాయి విక్రేతలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడించారు. ఇందులో పెద్దపల్లి జిల్లాలోని పెద్దబొంకూరు గ్రామానికి చెందిన కలవేన ప్రవీణ్‌కుమార్ (22), సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన పెరుక వెంకటేశ్ (19), మంచిర్యాల జిల్లా మదురానగర్‌కు చెందిన నార్ల అక్షయ్ (18), హైద్రాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన అలెగ్జెండర్ జోసెఫ్ (43)ను అరెస్ట్‌చేశామన్నారు. పెద్దపల్లి జిల్లాలోని అమర్‌నగర్ కు చెందిన బండి సాయిచరణ్ (21), కరీంనగర్ జిల్లాలోని సుస్తులాపూర్ గ్రామానికి చెందిన మీస సాయిరామ్ (19)లు పరారీలో ఉన్నారని తెలిపారు. కలవేన ప్రవీణ్ అనే వ్యక్తి ఓ ఆసుపత్రిలో నర్సింగ్ కోర్సు చేస్తు కరీంనగర్ జిల్లా బొమ్మకల్‌లో సాయిచరణ్, సాయి బిబ్బిలతో కలిసి రూమ్ అద్దెకు తీసుకున్నాడని తెలిపారు. సాయిచరణ్, ప్రవీణ్‌లు అక్షయ్‌కి తెలిసిన వ్యక్తి వద్ద భద్రాచలంలో గంజాయిని కొనుగోలుచేసి అద్దె గదిలో పెట్టుకొని ముగ్గురు కలిసి వేములవాడ, సిరిసిల్లలో ఫోన్స్ ద్వారా విక్రయిస్తున్నారన్నారు. నాలుగు రోజుల క్రితం ప్రవీణ్, సాయిచరణ్ కలిసి ఓ తెలిసిన వ్యక్తి వద్ద గంజాయిని, గంజాయితో తయారుచేసిన చాక్లెట్స్‌ను కొనుగోలు చేశారు. వాటిని తీసుకొని శుక్రవారం సిరిసిల్లలోని కొత్తచెరువు వద్ద మకాం వేయగా, వెంకటేశ్, అక్షయ్, జోసెఫ్ చేరుకొని తెలిసిన వారిని గంజాయి, గంజాయి చాక్లెట్స్‌ను విక్రయిస్తున్నారని తెలిపారు. పక్కా సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని పట్టుకునేందుకు ప్రయత్నిస్తుండగా సాయి చరణ్, సాయి రాంలు గంజాయి, డబ్బులతో పరారయ్యారన్నారు. దీంతో అక్కడే ఉన్న మిగితా విక్రేతలైన ప్రవీణ్, వెంకటేశ్, అక్షయ్, జోసెఫ్‌లను పట్టుకుని వారి వద్ద నాలుగు కిలోల 700 గ్రాముల గంజాయిని, 30 గ్రాముల గంజాయి చాక్లెట్‌లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, టౌన్ సిఐ రఘుపతి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.





2,19,038 క్వింటాళ్ల బియ్యం పక్కదారి

- మిల్లు యజమానులపై కేసు నమోదు

ఇల్లందకుంట/జమ్మికుంట జూన్ 28: జమ్మికుంట, ఇల్లందకుంటలోని సీతారామ పారా బాయిల్డ్, మహాశక్తి రైస్‌మిల్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు. ఎస్ఐ రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం సీతారామ రైస్‌మిల్ యజమానులకు 2022-23 నుంచి 2023-24 సంవత్సరానికి సంబంధించి సివిల్ సప్లయా వాళ్ల 2,19,038.28 క్వింటాళ్ల వడ్లు మిల్లింగ్ చేయాలని అప్పగించారు. ప్రభుత్వానికి బియ్యం అప్పగించకపోవడం, మిల్‌లో ఉండాల్సిన వడ్లను, బియ్యం పట్టించి వేరే వైపు మళ్లించి ఎక్కువ ధరకు అమ్ముకున్నట్లు గురువారం అధికారులు చేపట్టిన తనిఖీలో నిర్ధారణ అయినట్లు తెలిపారు. అందుకు గాను ప్రభుత్వానికి రూ. 86.38లక్షల రూపాయల నష్టం కలిగించినట్లు సివిల్ సప్లయా జిల్లా మేనేజర్ రజినీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్ యజమానులైన బండారు శారద, బండారు మారుతిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

మూతపడ్డ పాఠశాలలు తెరుచుకునేదెప్పుడు?


రామబద్రునిపల్లి గ్రామంలో మూతపడ్డ పాఠశాల

పెగడపల్లి, జూన్ 28: మండలంలో మూతపడ్డ పాఠశాలలను తిరిగి తెరిపించేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. మండలంలోని లింగాపూర్ అనుబంధ గ్రామమైన ఉప్పుపల్లె , బతికెపల్లి అనుబంధ గ్రామమైన కొండయ్యపల్లి, రామబద్రునిపల్లి, రాజారాంపల్లి తండా పాఠశాలలు విద్యార్థులు లేరని మూతపడ్డాయి. ఉప్పుపల్లె, కొండయ్యపల్లె, రామబద్రునిపల్లి పాఠశాలలు రెండు, మూడేండ్లుగా తెరుచుకోక పోగా రాజారాంపల్లి తండా పాఠశాల సైతం గత సంవత్సరం మూసివేశారు. ఆయా పాఠశా లలకు పక్కా భవనాలు, టాయిలెట్లు, తాగునీటి వసతి లాంటి సకల సౌకర్యాలు న్నప్పటికి విద్యార్థులు లేరని మూతపడ్డ పాఠశాలలకు విద్యార్థులను రప్పించేందుకు అటు ఉపాధ్యాయులు, ఇటు ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. రామబద్రునిపల్లి, రాజారాంపల్లి తండా పాఠశాలలకు ఒక్కో ఉపాధ్యాయుడు వస్తున్నట్లు చెబుతున్నప్పటికీ ఒక్క విద్యార్థి సైతం చేరలేదు. కొండయ్యపల్లి, ఉప్పుపల్లి పాఠశాలలకు ఉపాధ్యాయుల కేటాయింపు పాఠశాలలు తెరిచే ప్రయత్నం సైతం చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పదవి కాదు.. గౌరవం ముఖ్యం

- కేడీసీసీబీ ఛైర్మన్ రవీందర్‌రావు

కరీంనగర్ టౌన్, జూన్ 28: టెస్కాబ్ ఛైర్మన్ పదవి నుంచి తనను దించడం ఎవరితో సాధ్యం కాదని, తనకు పదవి కాదు.. గౌరవం ముఖ్యమని కేడీసీసీబీ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. కేడీసీసీబీ సమావేశమందిరంలో శుక్రవారం నిర్వహించిన కేడీసీసీబీ మహాజనసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘాలకు వన్నెతేవడమే కాకుండా దేశంలోని నాఫ్‌స్కాబ్ ఛైర్మన్‌గా వ్యవహరించిన కొండూరు రవీందర్‌రావుపై విశ్వాసం లేదంటూ పదవి నుంచి దించేందుకు అవిశ్వాస నోటీసు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. వారు చేసిన తప్పిదానికి వారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కేడీసీసీబీ, టెస్కాబ్, నాఫ్‌స్కాబ్ ఛైర్మన్‌గా సహకార రంగాల బలోపేతానికి చేసిన కృషి అభినందనీయమని, ఆయనకు రుణపడి ఉండాల్సి పోయి అవిశ్వాస లేఖ ఇవ్వడాన్ని, దానికి స్పందిస్తూ అవిశ్వాసానికి ముందే పదవికి కొండూరు రవీందర్‌రావు టెస్కాబ్ పదవిని రాజీనామా చేశారని అన్నారు. దీనికి కొండూరు రవీందర్‌రావు స్పందిస్తూ తనకు పదవి ముఖ్యం కాదని, గౌరవం కోసమే టెస్కాబ్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశాను... నాకు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుతోపాటు సీఎం రేవంత్ రెడ్డితో సహా ఇద్దరు మంత్రులు మినహా మిగిలిన వారంతా సన్నిహితులేనని, అయినా తాను పదవి కోసం ఆరాట పడకుండా రాజీనామా చేశానని అన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, కేడీసీసీబీ వైస్ ఛైర్మన్ పింగళి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న సన్నిధిలో జ్యేష్ఠాభిషేకం

● 108 కళశాలతో ప్రత్యేక పూజలు



కొండగట్టులో కళశ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మల్యాల, జూన్ 28: కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి సన్నిధిలో శుక్రవారం జ్యేష్ఠాభిషేకం ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం 108 కళశాలతో స్వామి వారికి అభిషేకం చేశారు. ఈవో చంద్రశేఖర్, ఏఈవో అంజయ్య, ఆలయ స్థానాచార్యులు కపీంధర్ ప్రధాన అర్చకులు జితేంద్రప్రసాద్, రామకృష్ణ, రఘు, ఉపప్రధాన అర్చకులు చిరంజీవి, మారుతీ పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ, చంద్రశేఖర్ ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

11 లీటర్ల గుడుంబా పట్టివేత



పట్టుబడిన గుడుంబా

కరీంనగర్ క్రైం/చొప్పదండి, జూన్ 28: కరీంనగర్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడుల్లో 11 లీటర్ల గుడుంబా పట్టుబడింది. కరీంనగర్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ కె నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం చొప్పదండి మండలం రాగంపేటలో దాడులు నిర్వహించారు. రాగంపేటకు చెందిన బాసరవేని శ్రీనివాస్ 11 లీటర్ల గుడుంబాతో పట్టుబడగా, ధర్మారం మండలం బంజ రుపల్లికి చెందిన ఇస్లావత్ కేవ్ల నాయక్ పరారీలో ఉన్నాడని సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ హెడ్‌కాని స్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, ఖాసీంబి, కమలాకర్, కమాలుద్దీన్, సంతోష్‌లు పాల్గొన్నారు.

జిల్లా జైలును సందర్శించిన ఐజీ



ఖైదీలతో మాట్లాడుతున్న ఐజీ మురళిబాబు

కరీంనగర్ క్రైం, జూన్ 28: కరీంనగర్ జిల్లా జైలును శుక్రవారం జైళ్లశాఖ ఐజీ మురళీబాబు సందర్శించారు. జైలులో ఖైదీల యోగక్షేమాలు, భోజన వసతులు, న్యాయసేవ, ఆరోగ్య సమస్యల గురించి ఖైదీలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలులో క్యాంటీన్, ఆసుపత్రి, ములాఖత్, ఫోన్ సౌకర్యం, లైబ్రరీ, ఖైదీల టాయిలెట్ల శుభ్రత, వంటశాల, జైలులోని పరిశ్రమ పెట్రోల్‌బంక్‌లో పనితీరును తెలుసుకుని అధికారులను అభినందించారు. జైలులోని గార్డెనింగ్, పరిశుభ్రత బాగుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ కె శ్రీనివాస్, వైద్య అధికారి కె వేణుగోపాల్, జైలర్ పి శ్రీనివాస్, బి రమేష్, డిప్యూటీ జైలర్ ఎ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ సుధాకర్‌రెడ్డి, ఎల్ రమేష్, ఎం సుధాకర్‌రెడ్డి, ఎస్ సంగీత సిబ్బంది పాల్గొన్నారు.

దోపిడీ దొంగల ముఠా అరెస్టు



మాట్లాడుతున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

మెట్‌పల్లి, జూన్, 28: మెట్‌పల్లి పట్టణంలో దోపిడీ దొంగల ముఠాను శుక్రవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై చిరంజీవిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని కిన్వట్ జిల్లాకు చెందిన కరన్ మరిభా ధోత్రె, సురేష్ అశోక్ పవార్‌లు మెట్‌పల్లి పట్టణానికి చెందిన హనుమంత్ పవార్‌తో కలిసి ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. సీఐ ఆదేశాల మేరకు పట్టణంలో ఎస్సై చిరంజీవి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కరన్ మరిభా ధోత్రె, సురేష్ అశోక్ పవార్‌లు పోలీసులను చూసి పారి పోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని విచారించారు. ముగ్గురు కలిసి మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడులోని హన్‌మాన్ నగర్ కాలనీలోని 2023 అక్టోబరు నెలలో బాస రుద్రయ్య ఇంట్లో దొంగతనానికి పాల్పడి సుమారు 10తులాల బంగారం, ఒక సెల్ ఫోన్ ఎత్తుకెళ్ళారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని పోచంపల్లి లక్ష్మీ ఇంట్లో 2024 ఏప్రిల్ నెలలో చోరీకి పాల్పడి 5తులాల బంగారం, వెండి అభరణాలు, నగదును అపహరించినట్లు తెలిపారు. వారి నుంచి దొంగతనానికి ఉపయోగించే రెండు ఇనుప రాడ్లు, రూ. 5వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని వివరిచారు. ముఠాను పట్టుకొవడంలో పకడ్బందీగా వ్యవహరించిన మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై చిరంజీవి, హెడ్ కానిస్టేబుల్ సదానందం, కానిస్టేబుల్స్ సంతోష్, కిరణ్‌లను డీఎస్పీ అభినందించారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

ముస్తాబాద్, జూన్ 28: మండలంలోని గూడెం గ్రామానికి చెందిన ఓ యువతి చికత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మూడు రోజుల క్రితం కరీంనగర్‌లో పురుగుల మందు తాగి భాగ్యలక్ష్మి అనే యువతి ఆత్మహత్య యత్నానికి యువతి పాల్పడగా ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం భాగ్యలక్ష్మి మృతి చెందింది. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విల పిస్తున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సంక్షోభంలో వ్యవసాయ రంగం

- రసాయనిక ఎరువులు తగ్గించాలి
సాంకేతికతను పెంపొందించాలి
- పీజేటీఎస్ఏయూ పరిశోధన విభాగం డైరెక్టర్ రఘురాంరెడ్డి



మాట్లాడుతున్న పరిశోధన విభాగం డైరెక్టర్ రఘురాంండ్డి

వేములవాడ టౌన్, జూన్ 28: తెలంగాణ వ్యవసాయరంగం ఎంతో క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, చిన్న రైతులను ప్రభావితం చేస్తూ వాతావరణ సుస్థిరత, ప్రతిస్పందనను ప్రమాదంలో ఉంచుతు న్నాయని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం సాంకేతిక విభాగం పరిశోధన విభాగం (పీజేటీఎస్ఏయూ) డైరెక్టర్ రఘురాంరెడ్డి రైతులకు సూచించారు. వేములవాడ పట్టణంలోని స్థానిక జర్మనీ సేవ్స్ స్వచ్ఛం ద సంస్థ భవనంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్ బాబు ఆదేశాలతో రైతులకు వ్యవసాయంపై డేటా ఆధారిత సాంకేతికతల ద్వారా వర్క్‌షాప్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్యపంటల వ్యవస్థల వైపు రైతులు ఆసక్తి చూపడం వలన ఇన్పుట్ ఖర్చులు పెరగడంతో రైతులు అప్పులపాలవుతున్నారని అన్నారు. ఆధునిక వ్యవసాయం ఆర్థిక ఒత్తిడి లను ఎదుర్కొలేకపోతున్నారని, వ్యవసాయ యాంత్రీకరణ వేగవంతం అవ్వడం, భూగర్భజలాలపై ఎక్కువ ఆధారపడటం అసమానతలను పెంచుతున్నాయని సూచించారు. దీంతో చిన్న, సన్నకారు రైతులను ప్రతికూల పరిస్థితులకు గురిచేస్తుందని తెలిపారు. వాతావరణ మార్పుల వలన అనిశ్చిత వర్షాలు, ప్రతికూల వాతవరణ పరిస్థితులను సృష్టిస్తూ సాంప్రదాయ వ్యవసాయ చక్రాలకు భంగం కలిగించి పంటల దిగుబడులను ప్రమాదంలో ఉంచుతున్నాయన్నారు. మట్టి క్షీణత , నీటి కొరత వంటి సమస్యలు విస్తృతంగా ఉన్నాయని, రసాయన ఎరువులను అతి వినియోగంగా, సమర్ధవంతం కాని నీటిపారుదల పద్ధతులు భూగర్భజలాలను ప్రభావితం చేస్తున్నాయని సూచించారు. మౌలిక సవాళ్ల ఎదుర్కొనే సామర్థ్యాన్ని, ఉత్పాదకతను మెరుగుపరచడానికి, వాతావరణ ప్రతిఘటనను ప్రోత్సహించడానికి సమగ్ర పరిష్కారాలను అవలంబించాల్సి ఉందన్నారు. అక్రాట్ ప్రాజెక్ట్‌తో డేటా ఆధారిత సాంకేతికతలను, మానవ కేంద్రిత డిజైన్‌లను ఉపయోగిస్తే, సాంకేతిక ఆవిష్కరణలు, స్థిరమైన సహజ వనరుల నిర్వహణ మధ్య సమతుల్యతను ప్రోత్సహిస్తుందని అన్నారు. స్థిరమైన వ్యవసాయ పద్ధతులు జీవన వైవిధ్య సంరక్షణకు సాంకేతికతను తోడు చేసుకుని ముందుకు సాగాలని తెలిపారు. సులువైన వ్యవసాయ విధానంతో పంట ఉత్పత్తిని ఘననీయంగా పెంపొందించుకోవచ్చని ఆర్థిక అవకాశాలను చిన్న సన్నకారు రైతులు మెరుగుపర్చుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో జర్మనీ సాంకేతికత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రఘు, డాక్టర్ కల్పన శాస్త్రి, పొలాస విశ్వవిద్యాలయం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు, జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్యాల, జూన్ 28: దిగువ కొండగట్టులో గల బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. జగిత్యాల నుంచి గురువారం కొండగట్టుకు ఆర్టీసీ బస్సులో వచ్చిన్నట్లు మృతుడి వద్ద లభించిన టికెట్‌ను బట్టి తెలుస్తోంది. మృతుడి వయస్సు 60ఏళ్ల లోపు ఉంటుందని ఆచూకి తెలిసిన వారు సంప్రదించాలని మల్యాల ఎస్సై-2 కుమారస్వామి తెలిపారు.

భార్య కేసు పెట్టిందని భర్త ఆత్మహత్య

సైదాపూర్, జూన్ 28: బొమ్మకల్ గ్రామానికి చెందిన నలువాల రాజు(40) అనే వ్యక్తి తన భార్య తనపై కేసు పెట్టిందని ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నలువాల రాజు మద్యానికి బానిసై తన భార్య, కొడుకును తరుచు కొడుతూగొడవ చేసేవాడు. శుక్రవారం రాజు మద్యం సేవించి భార్య, కొడుకును కొట్టి ఇంటి నుంచి వెళ్లగొట్టాడు. దీంతో భార్య సుమలత గ్రామంలోని పెద్ద మనుషులకు కలిసి సైదాపూర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి భర్త రాజుపై ఫిర్యాదు చేసింది. తనపై భార్య పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టిందని తెలుసుకున్న రాజు మద్యం మైకంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సుమలత ఇంటికి తిరిగి వచ్చి చూడగా రాజు ఉరి వేసుకొని కనిపించాడు. ఎస్సై జన్ను ఆరోగ్యం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కొండగట్టుకు పవన్‌కల్యాణ్

● ఏడాది క్రితం ఎన్నికల రథం వారాహికి పవన్ పూజలు ● ఏపీలో ఘనవిజయంతో దర్శనానికి వస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం



కొండపైన ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ, సీఎస్‌వో

మల్యాల, జూన్ 28: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేనాని కొనిదెల పవన్‌కల్యాణ్ శనివారం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాల్లో ఘనవిజయం సాధించడంతో ఆ విజయం వెనుక కొండగట్టు ఆంజనేయస్వామి అండ, ఆశీస్సులేనని మొక్కులు చెల్లించుకోవడానికి పవన్ కొండగట్టుకు వస్తున్నట్లు ఆయన అభిమానులు పేర్కొంటున్నారు. గత ఏడాది జనవరి 24న పవన్ కొండగట్టులో పర్యటించి ఏపీలో ఎన్నికల ప్రచారానికి వినియోగించే నూతన వాహనం వారాహికి పూజలు జరిపించారు. అనంతరం ఏపీలో ఆ వాహనంతో ఎన్నికల ప్రచారం చేయడం, అక్కడ పోటీ చేసిన 21 స్థానాల్లో గెలుపొందడం, ఏపీ డిప్యూటీ సీఎంగా పదవిని అలంకరించడం కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులేనని అందులో భాగంగానే కొండగట్టుకు వస్తున్నట్లు తెలుస్తోంది. పవన్ 15ఏళ్ల క్రితం కూడా ప్రజారాజ్యం పార్టీ ప్రచారంలో భాగంగా కొండగట్టుకు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. జనసేన పార్టీ ఏర్పాటుకు ముందు 2018లో రెండవ సారి రాగ జనసేన పార్టీ ఏర్పాటు చేశాక గతేడాది వచ్చిన పవన్ ఆంజనేయస్వామిని దర్శించుకొని అంజన్న అండతోనే తన రాజకీయ ప్రస్థానం మొదలుపెడుతున్న అని పేర్కొంటూ కొండగట్టులోనే ఎన్నికల ప్రచార వాహనంతో శమరశంఖాన్ని పూరించారు. గతంలో పార్టీ అధినేతగా రాగ ఈ సారి డిప్యూటీ సీఎం హోదాలో అధికారికంగా పర్యటిస్తున్నారు. ఇందుకు గాను దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా 240 మంది పోలీసులచే భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శనివారం పవన్‌కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లను ఆయన చీఫ్ సెక్యూరిటీ అధికారి అర్జున్, జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్, సీఐ నీలం రవి పరిశీలించారు.

చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



మాట్లాడుతున్న మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం,జూన్ 28: మండలంలోని రాజేశ్వర్‌రావుపేట గ్రామ శివారులో జాతీయ రహదారిపై చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను ఇబ్రహీంపట్నం పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 23న రాజేశ్వర్‌రావుపేట గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీ వద్దకు ముగ్గురు వ్యక్తులు వెళ్లి డ్రైవర్‌ను కొట్టి అతడి వద్ద నుంచి డబ్బులు, సెల్‌ఫోన్ దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలి పారు. శుక్రవారం మెట్‌పల్లి సీఐ, ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ గండి హన్‌మాన్ ఆలయం వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా బైక్‌పై వస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులైన ఏనుగు వంశీ(మేడిపల్లి), శివరాత్రి గణేస్(భీంగల్), మామడి శివ(మేడిపల్లి) అనే వ్యక్తు ల వద్ద నుంచి 3 సెల్‌ఫోన్‌లు, ఒక బైక్, 8 వేల నగదును స్వాధీనం చేసుకోని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

చుట్టుపక్కల ఇళ్ల తలుపులకు గడియ పెట్టి చోరీకి యత్నం

- స్థానికులు రావడంతో దుండగులు పరార్
- ఒకరిని పట్టుకుని పోలీసులకు అప్పగింత

హుజూరాబాద్, జూన్ 28: హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సైదాపూర్ రోడ్‌లోని అహల్యనగర్‌లో శుక్రవారం తెల్లవారుజామున చుట్టుపక్కల ఇళ్ల తలుపులకు గడియ పెట్టి చోరీకి యత్నం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని అహల్యనగర్‌లో నివాసం ఉంటున్న సతీష్ అనే వ్యక్తి ఇంటికి ఐదుగురు గుర్తు తెలియని దుండగులు వచ్చారు. మొదట కరెంటును నిలిపివేసి, చుట్టూ పక్కల ఇళ్లల్లో నివాసం ఉంటున్న వారు బయటకు రాకుండా తలుపులకు బయటి నుంచి గడియ పెట్టి ఉంచారు. సతీష్ ఇంట్లో అద్దెకు ఉండే రమేశ్ ఇంటి తలుపులను బాది చోరీకి యత్నం చేశారు. అతను చుట్టూ పక్కల వారికి ఫోన్ చేశాడు. వారు బయటకు రావడానికి ప్రయత్నించగా తలుపులు తెరుచుకోలేదు. దీంతో వారు మరికొంత మందికి ఫోన్లు చేయడంతో పాటు 100కు డయల్ చేశారు. ఈ క్రమంలో అందరు ఒకేసారి రావడంతో గమనించిన దుండగులు పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిలో ఒకరిని స్థానికులు పట్టుకున్నారు. వారి వద్ద ఇనుప రాడ్లు, కట్టర్లు, కత్తులు దొరికాయి ఈ క్రమంలోనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగను అదుపులోకి తీసుకున్నారు. వీరందరూ హరియాణా, బిహార్, ఒరిస్సా భాష మాట్లాడు తున్నారని స్థానికులు తెలిపారు. నెల రోజుల క్రితం అదే కాలనీలోని మహిళా కండక్టర్ ఇంట్లో రూ. 50వేల నగదుతో పాటు బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. అయినప్పటికీ పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ పెంచకపోవడంతో దొంగలకు అనుకూలంగా మారింది. కాగా నాలుగు సార్లు ఫోన్ చేసినా పోలీసులు ఆలస్యంగా రావడంపై స్థానికులు విమర్శలు చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

జగిత్యాల టౌన్, జూన్ 28: యువతిని హత్య చేసిన కేసులో ఒకరికి జీవిత ఖైదుతో పాటు రూ. 5వేల జరిమాన విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన గుండబోయిన నర్సు అనే మహిళ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తోంది. తనకు రాణి (15) అనే ఒక కూతురు ఉంది. చదువు మానివేసి ఇంటి వద్దే ఉంటోంది. అదే గ్రామానికి చెందిన పాలెపు తిరుమల్ నర్సు కూతురుతో సన్నిహితంగా ఉంటున్నాడు. తిరుమల్ 2016 డిసెంబర్ 7న రాణిని నమ్మించి గ్రామ శివారులో ఉన్న చేద బావి వద్దకు తీసుకెళ్లి మెడకు క్లచ్ వైరు బిగించి హత్యకు పాల్పడి అనుమానం రాకుండా మృతదేహాన్ని చేద బావితో పడేసి పరారయ్యాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన తన కూతురు తిరిగి రాకపోవడంతో నర్సు పోలీసులను ఆశ్రయించింది. రెండు రోజుల అనంతరం పోలీసుల విచారణలో రాణిని తిరుమల్ హత్య చేసి చేద బావిలో పడేసినట్లు గుర్తించారు. నర్సు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ అశోక్ కేసు నమోదు చేసి నిందితుడైన తిరుమల్‌ను కోర్టులో ప్రవేశ పెట్టారు. కోర్టు పోలీసులు సరైన సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లిఖార్జున్ కేసు వాదించారు. నేరం రుజువు కావడంతో ముద్దాయి అయిన తిరుమల్‌కు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ప్రధాన న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ముద్దాయికి శిక్ష పడడంలో కృషి చేసిన పోలీసుల అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

ఎన్‌టీపీపీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రావు



వెంకటేశ్వర్‌రావు

తిమ్మాపూర్, జూన్ 28: ఎన్‌టీపీపీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రావు ఎన్నికయ్యారు. హైదారాబాద్‌లో శుక్రవారం తెలంగాణ నాన్ టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్(ఎన్‌టీపీపీఏ గెజిటెడ్) రాష్ట్ర సంఘం ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో గల ఇరిగేషన్ సర్కిల్-2లో ఎన్‌టీపీపీఏగా విధుల నిర్వహిస్తున్న కొలుగూరి వెంకటేశ్వర్‌రావు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తెక్కల రామచంద్రారెడ్డి, సహ అధ్యక్షుడిగా మామిడి రమేశ్, కోశాధికారిగా శెట్టి సురేష్, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, శైలజారాణి, చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా హన్మంతు, లక్ష్మణ్, అనితరాణి, కార్యనిర్వహణ కార్యదర్శిగా బుట్టి సత్యనారాయణ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాజమల్లయ్య, గురువయ్య, సైపుల్లా, వినయ్‌కుమార్, సలహాదారులుగా విశ్వంభరాచారి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా యస్ విశ్వంబరాచారి, ఎన్‌టీపీపీఏ(రిటైర్డ్) వ్యవహరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



రజాక్(ఫైల్)

బోయినపల్లి, జూన్ 28: బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడిన సంఘ టనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. కొదురు పాక గ్రామానికి చెందిన మహమ్మద్ రజాక్ (64) ఇల్లంతకుంటలో నివాసం ఉంటున్నాడు. ద్విచక్రవాహనంపై శుక్రవారం స్వగ్రామానికి వచ్చారు. గ్రామంలో వాహనం అదుపు తప్పి కింద పడి మృతి చెందాడు. ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బెల్ట్ షాపు యజమానిపై కేసు నమోదు

ఇల్లందకుంట, జూన్ 28: మండలంలోని లక్ష్మాజీపల్లె గ్రామానికి చెందిన ఓ బెల్ట్ షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ మద్యం దాదాపు రూ. 19,200 విలువ గల మద్యాన్ని నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు తనిఖీ చేసి సరుకు స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

కలెక్షన్ చేసిన డబ్బులతో డ్రైవర్ పరార్

- పోలీసులకు ఫిర్యాదు చేసి డిస్ట్రిబ్యూటర్

జగిత్యాల టౌన్, జూన్ 28 :కలెక్షన్ చేసిన డబ్బులతో డ్రైవర్ ఉడాయించడంతో ఓ డిస్ట్రిబ్యూటర్ ఫిర్యాదు మేరకు జగిత్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన చైల్ సింగ్ అనే వ్యక్తి తెలంగాణ ప్రాంతానికి ఫైబ్రోస్ ఎలక్ట్రికల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నాడు. తన కంపెనీ లావాదేవీలకు సంబంధించిన విషయంలో చైల్ సింగ్ స్వయంగా వెళ్లి కలెక్షన్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రాజస్థాన్ ప్రాంతానికి చెందిన దయరాం సింగ్ అనే వ్యక్తిని ఏడాది క్రితం తన కారు డ్రైవర్‌గా చైల్ సింగ్ నియమించుకుని వ్యాపారం చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం చైల్ సింగ్ నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర పట్టణాల్లో తన కంపెనీకి సంబంధించిన కలెక్షన్ చేసుకుని గురువారం జగిత్యాలకు చేరుకున్నారు. కారును యావర్ రోడ్డు పార్క్ వద్ద పార్కింగ్ చేసి చైల్ సింగ్ కలెక్షన్ కోసం వెళ్లి తిరిగి వచ్చేసరికి కారులో ఉన్న డ్రైవర్ దయరాం సింగ్ కనబడలేదు. కలెక్షన్ చేసిన రూ. 18 లక్షల నగదుతో తన డ్రైవర్ దయారాం సింగ్ తనను మోసం చేసి ఉడాయించాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తోడేళ్ల దాడిలో గేదె, లేగ దూడ మృతి



మృతిచెందిన గేదె

కోనరావుపేట జూన్ 28: కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శివారులో సత్యనారాయణ పల్లె ప్రాంతంలో శుక్రవారం తెల్లవారుజామున తోడేళ్ల దాడి చేయగా గేదె, లేగ దూడ మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ధర్మా రం గ్రామానికి చెందిన కమిటిరెడ్డి అచ్చిరెడ్డికి చెందిన గేదే, లేగ దూడ రెండింటితోపాటు ఎద్దులను తమ పొలం వద్ద పశువుల పాకలో కట్టేసి ఇంటికి వచ్చాడు. శుక్రవారం తెల్లవారుజామున వెళ్లి చూసేసరికి మృతి చెందినట్లు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారులు బాపు రాజు చేరుకొని అడుగులను గుర్తించి తోడేళ్ల దాడిలో రెండు పశువులు మృతి చెందినట్లు గుర్తించారు. దీంతో రూ. 50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు బాధిత రైతుకు వెంటనే నష్టపరిహారం అందిస్తామని ఎఫ్ఎస్‌వో బాపురాజు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవి ప్రాంత రైతులు జాగ్రత్తగా ఉండాలని సూ చించారు. అటవీ ప్రాంతంలో చిరుతలు తోడేళ్లు తిరుగు తున్నా యని రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాత్రిపూట తమ పశువులను ఇంటి వద్దనే ఉంచుకోవాలని తెలిపారు.

పరిహారం కోసం రైతుల నిరసన



రైల్వే పనులను అడ్డుకుంటున్న రైతులు

తంగళ్లపల్లి, జూన్ 28: పరిహారం చెల్లించడం లేదని రైల్వే లైను పనులు జరుగుతున్న ప్రదేశం వద్ద బాధిత రైతులు నిరసన వ్యక్తం చేశారు. బాధిత రైతుల కథనం ప్రకారం.. తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లె గ్రామ శివారులోని 168, 169 సర్వే నంబర్లలో గ్యాదవేని రాములు, పెద్ద నర్సయ్య, చంద్రయ్య, ప్రసాద్, ప్రశాంత్, బాలయ్య, కనకయ్య, చిన్న నర్స య్య, మధులకు చెందిన మొత్తం 10 ఎకారాల భూమి ఉంది. రైల్వే లైను కోసం నాలుగు ఎకారాల భూమిని రెవెన్యూ అధికారులు సేకరించి ఎకారకు ఏడు లక్షల రూపాయల చొప్పున రైతులకు పరిహారం చెల్లించారు. కాని 168 సర్వే నంబరులో ఉన్న రెండు బావులు, ఒక బోరు బావికి సంబంధించి పరిహారం ఇవ్వడం లేదని రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికే నాలుగుసార్లు సర్వే చేసి కొలతలు తీసుకున్నారని పరిహారం మాత్రం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే అధికారులను ప్రశ్నిస్తే పోలీసుస్టేషన్‌లో వేయిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఉన్నాతాధికారులు జోక్యం చేసుకొని బావులు, బోరు బావి పరిహారం ఇప్పించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఇసుక వేలం వాయిదా

వెల్గటూర్, జూన్ 28: మండలం లోని స్తంభంపల్లి, పాసిగామ శివారు వ్యవసాయ భూమిలో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుకను శుక్రవారం వేలం వేయాల్సి ఉండగా దానిని శనివారానికి వాయిదా వేసినట్లు తహసీల్దార్ శేఖర్ తెలిపారు. అక్రమ ఇసుక నిలువలను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించి వాటిని స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఈ నెల 23న మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు అక్రమ ఇసుక డంపులపై దాడులు నిర్వహించారు. స్తంభంపల్లి శివారులో ఎల్లమ్మ గుడి సమీపంలో నిలువ ఉంచిన 700 ట్రాక్టర్ ట్రిప్పులు, పాషిగామ శివారులో సుమారు 169 ట్రాక్టర్ ట్రిప్పుల అక్రమ ఇసుకను గుర్తించి పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెట్రిక్ టన్నుకు రూ.375గా నిర్ణయించి వేలం వేయాలని నిర్ణయించారు. వేలం పాటలో ఒకరు మాత్రమే పాల్గొనడంతో వాయిదా వేసినట్లు తహసీల్దార్ తెలిపారు. గ్రామస్తులే ఇసుక వేలం దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

రైతులకు కొనుగోలు వివరాల రశీదు అందించాలి

జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి



రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

కోరుట్ల రూరల్, జూన్ 28 : రైతులకు పెస్టిసైడ్స్ విక్రయ కేంద్రాలలో కొనుగోలు చేసిన విత్తనాల వివరాలతో కూడిన రశీదును అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాణి దుకాణ యజమానులకు సూచించారు. శుక్రవారం పట్టణంలో వివిధ పెస్టిసైడ్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారిని నాగమణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న విత్తనాల నిలువలతో పాటు వాటి వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. పెస్టిసైడ్స్ విక్రయించే దుకాదారులు ప్రభుత్వ నిబంధలను పాటించాలన్నారు. లైసెన్స్ కలిగి ఉన్న వారే విత్తనాలు విక్రయించాలని సూచించారు. దుకాణాలలో స్టాక్ బోర్డు, నిలువ ఉన్న విత్తనాల విలువలతో కూడిన పటికలను ప్రతి దుకాణ దారుడు ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

'తెరుచుకోని పాఠశాల' కథనానికి స్పందన



మెట్‌పల్లిలోని ఉపాధ్యాయుడు నుంచి వివరణ స్వీకరిస్తున్న ఎంఈవో

మెట్‌పల్లి, జూన్, 28 : 'తెరుచుకోని పాఠశాల' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. వెంటనే కారణాలు తెలుసుకోవాలని విద్యాశాఖ జిల్లా అధికారి ఆదేశించడంతో ఎంఈవో భీమయ్య శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని ఏకలవ్యనగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈనెల 26న ఏబీవీపీ పాఠశాలల బంద్ ప్రకటించారు. దీంతో పట్టణంలోని ఏకలవ్యనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఇన్‌చార్జిగా ఉన్న ప్రధానోపాధ్యాయుడు అంకతి లింగారెడ్డి ఒక రోజు ముందుగానే పాఠశాలకు సెలవు ప్రకటించారు. దీంతో పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు కాలేరు. ఈ విషయంపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వివరణ కోసం పాఠశాలను సందర్శించామని, ప్రధానోపాధ్యాయుడు నుంచి సేకరించిన వివరాలను జిల్లా అధికారులకు అందజేస్తామని ఎంఈవో తెలిపారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



అవగాహన కలిపిస్తున్న పోలీసులు

కొడిమ్యాల, జూన్ 28 :సైబర్ నేరాల బారిన ఎవ్వరు పడవద్దని శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు కొడిమ్యాల పోలీసులు అవగాహన కలిపించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే వాటిని అటెండ్ చేయ వద్దన్నారు. సైబర్ నేరానికి గురైతే 1930 ఫ్రీ కాల్ చేయాలని కోరారు. వాహనాలను నడిపే వారు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ ధరించకుండ వాహనాలను నడుపవద్దని కోరారు. నిబంధనలను విస్మరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు అర్షరాజు, సౌందర్య, కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, రాజు ఉన్నారు.

అక్రమ కట్టడాల తొలగింపు

కోరుట్ల, జూన్ 28 : పట్టణంలోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను మున్సిపల్ అధికారులు, పోలీసుల సహకారంతో తొలగించారు. వర్షకాలం దృష్టిలో ఉంచుకోని కలెక్టర్ ఆదేశాల మేరకు మద్దుల చెరువు ప్రాంతంలో అక్రంగా నిర్మాణం చేసిన కట్టడాలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు బఫర్ జోన్‌లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలకు మున్సిపల్ అధికారులు నోటీసులను జారి చేసినట్లు వాటి రెండు రోజులలో తొలగిచనున్నట్లు వారు తెలిపారు. మున్సిపల్ శాఖ, ఇరిగెషన్, రెవ్వెన్యూ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాయికల్, జూన్ 28: రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో 2001-02లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమ చిన్నపాటి పాఠశాల గుర్తులను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మచ్చ గంగాధర్, ఉపాధ్యాయులు గంగరాజం, సురేష్, శేఖర్, రాంరెడ్డి, మైమున, విద్యార్థులు ప్రసాద్, అబ్బూరి శ్రీనివాస్, రాడం శ్రీనివాస్, రాజేందర్, సురేష్, రాంరెడ్డి, అందె రంజిత్, సరిత, నాగాంజలి, రజిత, రాజ్యలక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఉచిత చేప పిల్లల పంపిణీపై సందిగ్ధం..

- యేటా జూన్ మొదటి వారంలోగా టెండర్లు పూర్తి
- ఈ యేడాది ఇంకా ప్రారంభం కాని కసరత్తు
- కరువైన ప్రభుత్వ స్పష్టత
- మత్స్యకారుల్లో ఆందోళన



జగిత్యాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కులవృత్తిపై ఆధారపడి జీవించే మత్స్యకారుల జీవన ప్రమాణాలను పెంచాలనే ఉద్దేశంతో చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ ప్రక్రియపై నీలి నీడలు కమ్ముకున్నాయి. రాష్ట్రంలో 2016 సంవత్సరంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా ప్రతీ సంవత్సరం జూన్ మొదటి వారంలోగా జిల్లా స్థాయిలో చేప పిల్లల సీడ్ సరఫరాకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేసేది. గత యేడాది వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర వ్యాప్తంగా 29,368 చెరువుల్లో 7,612.33 లక్షల చేప పిల్లలు, రొయ్య పిల్లలను విడుదల చేశారు. ఇందులో జగిత్యాల జిల్లాలో 683 చెరువుల్లో 182.45 లక్షల చేప పిల్లలు, రొయ్య పిల్లలను పంపిణీ చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన కొద్ది జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువుల వారీగా సీడ్‌ను వేసేవారు. కానీ ఈ యేడాది జూన్ పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో జిల్లా మత్స్య శాఖలో దీనిపై ఎలాంటి కదలిక లేదు. ఫలితంగా ఈ ఏడాది ఉచిత చేప పిల్లల పంపిణీకి మంగళం పాడినట్లేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. చేప పిల్లల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో మత్స్య కారులు ఆందోళన చెందుతున్నారు.

ఈ ఏడాది ఇంకా మొదలు కాని కసరత్తు..

ఈ ఏడాది ఉచిత చేప పిల్లల సీడ్ పంపిణీ ఉంటుందా... లేదా...? అని మత్స్యకారుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంపిణీ చేస్తామని కానీ, చేయలేమంటూ కానీ ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయలేదు. అయితే జిల్లా స్థాయిలో ఏటా సీడ్ సరఫరాకు జూన్ రెండో వారంలోనే టెండర్ల ప్రక్రియ ముగుస్తుంది. కానీ ఈ సారి జూన్ ముగింపు దశకు చేరుకుంటున్నా టెండర్లపై జిల్లా మత్స్యశాఖలో ఎలాంటి కదలిక లేదు. ఫలితంగా ఈ సారి చేపపిల్లలు చెరువుకు చేరడం అనుమానమేనని మత్స్యశాఖ ఉద్యోగులతో పాటు మత్స్యకారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంపై మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి తమను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టాలి

మర్రి నర్సయ్య, మత్స్య కార్మిక సంఘ నాయకులు,



మత్స్య కారుల జీవనప్రమాణాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని యథావిధిగా అమలు చేయాలి. ప్రస్తుత యేడాదికి గాను వెంటనే ప్రణాళికలు రూపొందించి అవసరమైన కసరత్తులు పూర్తి చేయాలి. జూలై మొదటి వారంలోగా చెరువులు, కుంటల్లో చేప పిల్లలను విడుదల చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలి.

ఎలాంటి ఆదేశాలు రాలేదు

శివ ప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి



ఉచిత చేప సీడ్ సరఫరాకు సంబంధించి ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి ఆదేశాలు అందలేదు. సరఫరా చేస్తారా.. లేదా. అనే దానిపై ఉన్న తాధికారుల నుంచి కూడా ఎలాంటి సమాచారం లేదు.

అయితే ఈ ఏడాది సంబంధించి చెరువుల్లో వేయాల్సిన చేప పిల్లల సీడ్ ప్రణాళికను సిద్ధం చేసి ఉంచాం. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే వాటి ప్రకారం ముందుకెళ్లడానికి ఏర్పాట్లు పూర్తి చేశాము.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు సిబ్బంది కృషి చేయాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

రాయికల్, జూన్ 28: సీజనల్ వ్యాధుల నియంత్రణకు సిబ్బంది కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా ఒడ్డెలింగాపూర్‌లో క్షేత్ర స్థాయిలో గృహాలను ఆరోగ్య సిబ్బందితో కలిసి సందర్శించి ప్రజలకు దోమల వల్ల సంభవించు మలేరియా, డెంగ్యూ, మెదడువాపు వ్యాధులు, దోమల నియంత్రణకు చేపట్టే చర్యలను వివరించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిల్వ ఉన్న నీటిని పారబోసి నీటి తొట్టిలను, పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో తాగునీరు కలుషితం కావడం వల్ల టైఫాయిడ్, కామెర్లు, కలరా, అతిసారా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని, కావున తాగునీటిని మరగకాచి చల్లార్చి తాగాలని, క్లోరినేషన్ చేయబడిన సురక్షితమైన నీటిని తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో సంభవించు వ్యాధుల పట్ల వాటి నియంత్రణకు చేపట్టే కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే రామాజీపేట గ్రామ పంచాయతీని సందర్శించి దోమల నియంత్రణ కోసం తయారు చేసే ఆయిల్ బాల్స్ తయారీని పరిశీలించి వాటిని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బందితో వేయించి ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, హెచ్‌ఈవో శ్రీధర్, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీధర్, ఫార్మాసిస్ట్ దీపిక, స్టాఫ్ నర్సులు మౌనిక, స్వాతి, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, ఏఎన్ఎంలు దేవలక్ష్మి, లావణ్య, జలజ, ఉపాధ్యాయులు, ఎంఎల్‌హెచ్‌పీ రాహుల్, ఏఎన్ఎంలు సంగీత, లత పాల్గొన్నారు.

పగిలిన మిషన్‌భగీరథ పైపు లైన్

నిలిచిన మంచి నీటి సరఫరా

మెట్‌పల్లి రూరల్, జూన్, 28 : మెట్‌పల్లి మండల శివారులో మిషన్ భగీరథ పైప్ లైన్ శుక్రవారం పగిలిం ది. దీంతో జిల్లాల్లోని పలు మండలల్లోని గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట గ్రామ శివారు నుంచి సమీపంలోని పలు మండలలాకు మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా చే స్తున్నారు. మెట్‌పల్లి మండల శివారులో అనుసంధా నం చేసే ప్రధాన వాల్ దగ్గర మిషన్ భగీరథ పైప్ పగిలిపోయింది. విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు.

తహసీల్దార్ ఎదుట పలువురి బైండోవర్

రాయికల్, జూన్ 28: మండలంలోని దావన్‌పెల్లి గ్రామానికి చెందిన గుడుంబా విక్రయిస్తూ పట్టుబడిన మాలోతు లక్ష్మి, ధర్మాజీపేటకు చెందిన లావుడ్య నాగరాజు, లావుడ్య గంగాధర్‌లను ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ శుక్రవారం తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం ఎదుట బైండోవర్ చేశా రు. భవిష్యత్‌లో గుడుంబా తయారు చేస్తే రూ.లక్ష జరి మానా, జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఎక్సైజ్ ఎస్సై రాజేందర్, కానిస్టేబుల్ మమత, అబ్దుల్లా, సిబ్బంది ఉన్నారు.

దోమల నివారణపై అవగాహన

వెల్గటూర్, జూన్ 28: వర్షాకాలం నేపథ్యంలో ప్రతీ ఒక్కరు ప్రతీ ఒక్కరు దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ సూచించారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం స్తంభంపల్లి మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గు రుకుల పాఠశాలలో, కిషన్‌రావుపేటలో దోమల నివా ర ణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలువ ఉండే ప్రాం తాలలో దోమలు అభివృద్ధి చెందుతాయని, పాత ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు వంటివి ఇంటి సమీపంలో లేకుండా చూసుకోవాలన్నారు.

దోమలు పుట్ట కుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరు చుట్టుపక్కల ప్రాంతా లలో నీరు నిలువ ఉండకుండా చూడాలని కోరారు. వ ర్షాకాలంలో సంభవించే అంటు వ్యాధులు, దోమల వలన వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కా ర్యక్రమంలో సీహెచ్‌వో జగన్నాథం, హెల్త్ అసిస్టెంట్ ప్ర సన్న కుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కొత్త భవనానికి పగుళ్లు

- చిన్న వర్షానికి బయటపడుతున్న లోపాలు..
- కాంట్రాక్టర్ నాసిరకం నిర్మాణం..
- ప్రభుత్వ పాఠశాలలో కారుతున్న నీరు



రాజేశ్వర్‌రావుపేటలోని ప్రభుత్వ పాఠశాలలో వర్షానికి కారుతున్న నీటిని చూపుతున్న ఎంఈవో భీమయ్య

మెట్‌పల్లి రూరల్, జూన్, 28 : ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం శిథిలావస్థలో ఉన్న స్కూళ్లకు నిధులు కేటాయిస్తూ మరమ్మతులు చేపిస్తుంటే మరికొన్ని చోట్ల కొత్త పాఠశాలలు కట్టే కాంట్రాక్టర్లు నాసిరకం నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో చిన్న చిన్నా వర్షానికి పగుళ్ల ఏర్పడటం, వర్షపు నీరు కారడం జరుగుతోంది. మండలంలోని రాజేశ్వర్‌రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో భీమయ్య సందర్శించారు. ఇటీవల నూతనంగా నిర్మించిన భవనానికి పగుళ్ల ఏర్పడి వర్షానికి నీరు కారుతున్న గోడలను స్థానిక ఉపాధ్యాయుడితో కలిసి పరిశీలించారు. భవనం కట్టి ఆరు నేలలకు ఇలాంటి సమస్య ఏర్పడడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని ఎంఈవో తెలిపారు. గ్రామంలోని పాఠశాలకు ఉన్న పాత భవనం శిథిల వ్యవస్థకు చేరుకుంది. శిథిల వ్యవస్థలో ఉన్న భవనం ఎప్పుడు కూలి ప్రమాదం జరుగుతుందోనని ముందుగానే సమస్యను తాజా మాజీ సర్పంచు కట్ట శ్రీధర్ అప్పటి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ఎంపీపీ, డీఎంఎఫ్‌టీ కింద నూతన భవనం నిర్మాణానికి రూ. 17.50లక్షల నిధులను మంజూరు చేశారు. గ్రామానికి చెందిన మాజీ ఎంటీసీ నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. నాణ్యతలో పాలతో భవనం నిర్మాణం చేపట్టడడంతో గొడలకు పగులు ఏర్పాడ్డాయి. సంబంధిత అధికారులు నాణ్యతను పట్టించుకోకపోవడంతోనే గొడల్లో పగుళ్ల వచ్చినట్లు ఆరోపిస్తున్నారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి భవనం పైకప్పు నుంచి నీరు కారుతోంది. దీంతో పాఠశాల భవన నిర్మాణాల్లో నాణ్యత బట్టబయలైంది. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులను విద్యార్థులు ఏదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మనగర్‌లో డ్రైడే

మెట్‌పల్లి రూరల్, జూన్, 28 : స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో భాగంగా మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని పంచాయతీ సిబ్బంది నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంతో పాటు ప్రభుత్వ పాఠశాలలోని పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి, టాలెంట్స్‌లను శుభ్రం చేయించి బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లించి, మంచి నీటి ట్యాంక్‌లను పంచాయతీ సిబ్బందితో కార్యదర్శి నిజాముద్దిన్ శుభ్రం చేయించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ నిల్వ ఉన్న నీటిని పొయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మురికి నీరు నిల్వ వల్ల దోమల వృద్ధి చెంది విషజ్వరాలు, అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. గ్రామంలో సీజనలు వ్యాధులు ప్రభలకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలన్నారు.

పరిసరాల పరిశు భ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుంతల తవ్వకాలను వేగవంతం చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఏపీడీ

కొడిమ్యాల, జూన్ 28 : మొక్కలు నాటడానికి గుంతల తవ్వకం పనులను వేగవంతం చేయాలని ఏపీడీ మదన్‌మోహన్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఉపాధిహామీ పనులలోని ఏడు రకాల రిజిస్టర్‌లను పరిశీలించారు. కొడిమ్యాల, నాచుపల్లి గ్రామ పంచాయతీలలో ఉపాధిహామీ, రిజిస్టర్లతో పాటుగా వర్క్‌ఫైల్, జాబ్ కార్డులను సంపూర్ణంగా పరి శీలించారు. కొడిమ్యాలలోని సంప ద వనాలను, నర్సరీని ఆయన పరిశీలించారు. ఏపీడీ వెంట ఎంపీడీవో స్వరూప, ఏపీవో సతీష్, టీఏ శ్రీనివాస్, కార్యదర్శులు వంశీ వర్ధన్, శేఖర్ సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ పంప్‌సెట్ల దొంగతనం

మల్యాల, జూన్ 28: మండలంలోని ఓగులాపూర్ శివారులో వరదకాలువకు రైతులు అమర్చుకున్న విద్యుత్ పంప్‌సెట్లు దొంగతనంకు గురి అయ్యాయి. అయిదుగురు రైతులకు చెందిన విద్యుత్ పంప్ సెట్లను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారంటూ బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు. గత ఇరవై రోజుల క్రితం మల్యాల, ముత్యంపేట పరిధిలోని వరదకాలువకు అమర్చుకున్న పంప్‌సెట్లు కూడా చోరీకి గురి అయ్యాయి.

ఘనంగా మహాలక్ష్మీ అమ్మవారి బోనాలు

జగిత్యాలరూరల్, జూన్ 28 : జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామంలో శుక్రవారం మహాలక్ష్మీ అమ్మవార్ల బోనాల పండగ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా డప్పుచప్పుళ్లతో ఆలయం వరకు వెళ్లి మొక్కులు చెల్లించారు.

అనంతరం తమ వెంట తెచ్చు కున్న నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిం చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని మొ క్కులు చెల్లించారు. ఈకా ర్యక్రమంలో మహిళలు, యువకులు, మున్నూరు కాపుసంఘ సభ్యులు పాల్గిన్నారు.

ధర్మపురి ఫైర్ స్టేషన్ అధికారిగా శ్రీకాంత్

ధర్మపురి, జూన్ 28: ధర్మపురి ఫైర్ స్టేషన్ అధికారిగా చెలుపూరి శ్రీకాంత్‌ను నియమించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయనకు ఫైర్ సిబ్బంది మర్యా ద పూర్వకంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కేదెవరికో...?

- 35 మందితో జాబితా సిద్ధం
- అధిష్ఠానానికి తలనొప్పిగా మారిన వైనం

కథలాపూర్, జూన్ 28 : కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేస్తున్న నేపథ్యంలో కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం పోటీ తీవ్రమైంది. అధిష్ఠానం నుంచి మండలాల వారీగా ఆశావాహుల జాబితా పంపించాలని ఆదేశాలు రావడంతో 35 మంది పదవిని ఆశిస్తున్నట్టు తెలిసింది. విపరీతమైన పోటీ పెరగడంతో ఎంపిక విషయంలో నేతలకు తలనొప్పిగా మారే పరిస్థితులు తలెత్తినట్టు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

● చైర్మన్ పదవి జనరల్‌కు కేటాయింపు

కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని జనరల్ విభాగానికి కేటాయించారు. దీంతో అన్ని సామాజిక వర్గాలు ఆశించే అవకాశాలు ఉన్నందు వల్ల పోటీ తీవ్రమైందని తెలుస్తోంది. అయితే పార్టీని కష్టకాలంలో ఉన్న సమయంలో ముందుకు నడిపించిన నాయకులు తమకే చైర్మన్ పదవి వస్తుందని నమ్ముతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం అనుసరించిన పలు ప్రజా వ్యతిరేక విధానాలు, పథకాల అమలులో జాప్యం, పనుల పెండింగ్‌పై వివిధ రకాల నిరసనలు చేపట్టిన తాము చైర్మన్ పదవికి అర్హులమని వాదిస్తున్నారు. జనరల్‌కు కేటాయించినందు వల్ల ఓసీలకే అవకాశం ఉంటుందని ఆ సామాజిక వర్గాలు ఆశలతో ఉన్నారు. జనరల్ విభాగంలో అన్ని వర్గాలు అర్హులేనని అధిష్ఠానం ముందు చెప్పేందుకు ఇతర వర్గాలు ప్రయత్నం చేస్తున్నాయని తెలిసింది. పది సంవత్సరాలుగా పదవులు లేక వేచి ఉన్న నేతలు చైర్మన్ పదవి దక్కించుకునేందుకు పోటీ పడుతున్నారు. గత బీఆర్ఎస్ హయాంలో మొ దటిసారి ఎస్సీ జనరల్, రెండో సారి జనరల్, మూడో సారి బీసీ మహిళ కు చైర్మన్ పదవిని కేటాయించారు. కథలాపూర్ మార్కెట్‌కు ఆదాయం పుష్కలంగా ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు మాత్రం పూర్తి కాలేదు. గత ఏడాది రు. 3 కోట్ల దాకా నిల్వ ఉన్నట్టు అప్పటి పాలక వర్గాలు ప్రకటించాయి. ఐదెకరాల విస్తీర్ణంలో ఉన్న మార్కెట్ పూర్తిగా చెట్ల పొదలతో నిండి ఉంది. సీసీ పనులు, షెడ్ల నిర్మాణం, రైతులకు తాగు నీటికి వాటర్ ట్యాంకులు వంటి పనులకు రు. 1.5 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వంకు పంపించినా అనుమతులు రాకపోవడం వల్ల పనులకు మోక్షం లభించలేదు. నూతన చైర్మన్ ఎంపిక విషయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆశీస్సులు ఎవరికి ఉండనున్నాయనేది ప్రస్తుతం చర్చనీయాం శంగా మారింది.

కోరుట్లలో పెరుగుతున్న ఆశావహుల సంఖ్య

కోరుట్ల రూరల్ : కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం రోజు రోజుకూ ఆశావహుల సంఖ్య పెరుగుతుండడంతో అధికార పార్టీ నేతలలో టెన్షన్ నెలకొంటోంది. కోరుట్ల మున్సిపల్‌తో పాటు మండలంలోని 15గ్రామాలు మూడు అనుబంధ గ్రామాలు ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు కాగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ గెలుపొందాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదివికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి పని చేస్తున్న నేతలు తమకు చైర్మన్ పదవి కావాలని నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుల దృష్టికి తీసుకెళ్లి వారి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కూడ పదవి కావాలని ఇప్పడికే కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను కలిసారు. మండలంలోని మేజర్ గ్రామ పంచాయితీకి చెందిన మాజీ జడ్పీటీసీ భర్త కొతం రాజం, ప్రస్తుత ఎంపీటీసీ సభ్యురాలు భర్త చింతకింది సంజీవరెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ, గంగాధర్ గౌడ్, శశీంధర్‌రెడ్డి చైర్మన్ గిరి కోసం పోటీ పడగా కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు జోగినిపల్లి గ్రామనికి చెందిన ఎలేటి మహిపాల్ రెడ్డి, చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి కూడా పోటీలో ఉన్నారు. మరి అధిష్ఠానం పెద్దల ఆశీస్సులు, నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి సహకారం ఎవరికి ఉంటుందో చూడాలి.



కథలాపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయం